వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కడప గురువారం 16 నవంబరు 2023

## బద్వేలు అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**బద్వేలు, నవంబర్ 15 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని కడప ఎంపీ వైఎస్. అవినాష్ రెడ్డి అన్నారు. బద్వేలు అభివృద్ధికి ముఖ్యమంత్రి కేటాయించిన 135 కోట్ల నిధులలో భాగంగా 3 కోట్లతో నిర్మించిన రూపరాంపేట శివాలయం రోడ్డును బుధవారం ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ బద్వేలు అభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక దృష్టిపెట్టి రూ.135 కోట్లు నిధులు విడుదల చేయగా వాటి ద్వారా పట్టణంలో అనేక ప్రాంతాలలో రోడ్లు వేయడం వలన సుందరికరణంగా మారాయన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రూపరాంపేట శివాలయంకు వెళ్లే రహదారి ఎంత దయనీయంగా ఉందో మీరు చూసే ఉంటారని నేడు రూ.3కోట్లతో సీసీ రోడ్లు వేసి ప్రజల కల నెరవేర్చడం జరిగిందన్నారు. ఇదంతా ప్రభుత్వ సహకారం అందించడం వలనే జరిగిందని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్రంలో అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి వాటి ఫలాలను ప్రజలకు అందేలా ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలకంటే అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందించిందన్నారు. బద్వేలుపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఈ ప్రభుత్వం చేసి చూపిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మరెన్నో పథకాలను తీసుకురావాలని సంకల్పంతో చూస్తున్నారని అధికారులు ఎక్కడా రాజీ పడకుండా పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధలు మాట్లాడుతూ బద్వేలు అభివృద్ధికోసం పాటు పడుతున్నామని ప్రత్యేక నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్తీకమాసం వచ్చిందంటే రూపరాంపేట శివాలయానికి వెళ్లాలంటే ఇబ్బందులు పడేవారని, ఈ రోజు రూ.3కోట్లతో ఒకటిన్నర కిలోమీటరు రోడ్డును పూర్తి చేయడం శింగసాని శివయ్య ఆధ్వర్యంలో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడా చైర్మన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, కరెంటు రమణారెడ్డి, వైస్‌చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ, గోపాలస్వామి, బంగారు శ్రీనయ్య, డైరెక్టర్ సుందరరామిరెడ్డి, యద్దారెడ్డి, శింగసాని శివయ్య పుత్రా శ్రీరాములు, మునెయ్య, పోలిరెడ్డి, కేశవరెడ్డి, రాజేష్, తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించండి



**మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :** పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో మంజూరు చేస్తున్న ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి తెలిపారు. గురువారం మదనపల్లె నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. తొలుత ఉదయం రూరల్ మండలంలోని వలసపల్లె వద్ద ఎన్ఆర్ఈజిఎస్ పనులను పరిశీలించి కార్మికులతో పరస్పరం చర్చించారు. అనంతరం బసినికొండ వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, సచివాలయాన్ని సందర్శించారు. రామాచార్లపల్లె అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపియూపి పాఠశాలను తనిఖీ చేశారు. కొండామర్రిపల్లె ఆర్‌బికే కేంద్రాన్ని, జగనన్న కాలనీని సందర్శించారు. మధ్యాహ్నం వెలుగు కార్యాలయంలో ఎస్‌హెచ్‌జి గ్రూపులతో పరస్పరం చర్చించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు పొందుతున్న ప్రతి పథకంపట్ల అధికారులు అవగాహన కల్పించాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. స్వయం సహాయక గ్రూపుసభ్యులు పొందుతున్న రుణాలు గురించి కూడా మహిళలకు వివరించాలన్నారు. కార్యాలయాల్లో ఉద్యోగుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట డిఎల్‌డిఓ లక్ష్మీపతి, ఎంపిడిఓ భానుప్రసాద్, హౌసింగ్ డిఈ రామస్వామిరెడ్డి, ఈఓఆర్‌డి వెంకటసుబ్బయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్లాసులో నేర్చుకున్నదే విద్య కాదు

**పుల్లంపేట, నవంబరు 15 ప్రభాతవార్త** క్లాసురూములో నేర్చుకున్నదే విద్య కాదు ఆటల మైదానంలో నేర్చుకున్నది కూడా విద్యేనని రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్‌బివిడిసభ క్రీడామైదానంలో రాష్ట్ర స్కూల్‌బ్యాండ్ పోటీలు సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రంలో ప్రస్తుతం ఆరు టీములు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొన్నాయన్నారు. 10 సంవత్సరాల నుంచి స్కూల్‌గేమ్ కాంపిటీషన్లలో బ్యాండ్‌కు ప్రాధాన్యత తగ్గిందన్నారు. నాడు నేడులో 1500 పాఠశాలల్లో అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, ఫిజికల్ ఎడ్యుకేషన్ గురించి ఆయన వివరించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థికి విద్యాకానుక కిట్‌లను ఇవ్వడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, బియ్యం పోషణ, గోరుముద్ద గురించి వివరించారు. వ్యాయామ విద్యకు గుర్తింపు ఇస్తామన్నారు. స్పోర్ట్స్ కిట్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. 662 పాఠశాలల్లో ఆటల క్రీడా మైదానాల కోసం 5 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాయామ విద్యకు ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దానిని గురించి వివరించారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని డిపార్టుమెంట్లలో ఈ కార్యక్రమాన్ని సిఎం కప్ వరకు తీసుకుపోవడం జరుగుతుందన్నారు. క్రీడాకారులను పాఠశాలల నుంచి తయారు చేయాలనే ఉద్దేశ్యంతో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో కొన్నిరోజులుగా పిఇటిలు పాఠశాలల నుంచి తయారు చేయడంలో నేతృత్వం వహించారని ఆయన అన్నారు. స్కూలు క్రీడాకారులను తయారు చేయడానికి పిఇటిలను అందరిని ఒకచోటికి చేర్చి మాట్లాడుకోవడానికి నెలకోసారి స్కూల్ కాంప్లెక్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పోటీల్లో 6 బ్యాండ్‌లు రాష్ట్రస్థాయిలో పాల్గొనడం చాలా తక్కువని, వచ్చే సంవత్సరానికి వీటిని 100 వరకు తయారు చేయడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముద్దా వెంకటసుబ్బారెడ్డి, సిఇఒ పురుషోత్తం, పివిజిపల్లె వ్యాయామ ఉపాధ్యాయులు నూకల చంద్రకుమార్ ఇంకా ఈ పోటీల్లో పాల్గొనడానికి వచ్చిన పలువురు జిల్లా, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసం.. మనోధైర్యమే విజయానికి పునాదులు



**వేంపల్లె, నవంబర్ 15, ప్రభాతవార్త :** ఆత్మవిశ్వాసం.. మనోధైర్యమే విజయానికి పునాదులు అని డీఈవో రాఘవరెడ్డి, జిల్లా సమగ్ర శిశు పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం వేంపల్లెలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డీఈవో, పీవోలు సందర్శించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే 250మంది విద్యార్థులతో సమావేశమయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ పరీక్షల భయాన్ని పోగొట్టేందుకు ఇలాంటి మోటివేషనల్ క్లాసెస్ ద్వారా మనోధైర్యం, ఆత్మవిశ్వాసం కలిగిస్తున్నామని, నిజజీవితంలో విద్యార్థులు రాణించాలంటే మార్కులే ప్రామాణికం కాదని, ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం పెట్టుకుని లక్ష్యసాధన కోసం ప్రయత్నం చేయాలని కృషి, తపన, ఆసక్తి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని, సాధించడానికి కావల్సిన వ్యక్తిత్వాన్ని, మనస్తత్వాన్ని అలవరచుకోవాలని తెలిపారు.

## వైకాపాకు మరో సారి అవకావం ఇస్తే రాష్ట్రం పాతాళానికే



**కడప వైద్యవిభాగం, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు వైకాపాకు మరో మారు అవకాశం ఇస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పాతాళానికి పడిపోతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఆర్‌కే నగర్‌లో బుధవారం యాటగిరి రాంప్రసాద్ ఆధ్వర్యంలో వైకాపా నాయకుడు రాజుతో పాటు 50 కుటుంబాల మహిళలు టీడీపీలోకి చేరడంతో వారికి మాధవి, రాష్ట్ర నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కడప నియోజకవర్గ వర్గ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి మాట్లాడుతూ తెదేపా మహిళా అభ్యర్థిగా తనను ఆదరించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యవనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికత కోసం చంద్రబాబు డ్వాక్రా గ్రూపులను ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే ఏడాదికి 3 సిలిండర్లు, కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతున్నా అందరికీ రూ.15వేల, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం తదితర మేనిఫెస్టోను వివరించారు. తెదేపా ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా బాలుడు మృతి



**రామసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని మూగవాడి పంచాయితీ గుండ్లపల్లె గ్రామానికి చెందిన మంజునాథ్‌రెడ్డి, నందినిలకు చెందిన చిన్నారి జోహిత్‌రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందాడు. బుధవారం ఉదయం వ్యాక్సిన్ వేసి వెళ్ళాక బిడ్డను నిద్రపుచ్చారు. మధ్యాహ్నమైన బిడ్డ లేవకపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు బిడ్డను తీసుకొని పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి వెళ్ళారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# ఎవరికి వారే యమునా తీరే..!

**- రాజంపేట అభ్యర్థిని తేల్చని తెదేపా, - ఇన్‌ఛార్జ్ నామమాత్రమే**

**- పార్టీ నేతలకు అంతుపట్టని అధిష్ఠాన వైఖరి**

**- క్షేత్రస్థాయిలో నేతలకు మద్దతుగా విడిపోయిన కార్యకర్తలు**

**(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)** రాజంపేట అభ్యర్థిని తేల్చే విషయంలో, క్లారిటీ ఇచ్చే విషయంలో ఎప్పుడు కూడా తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నాన్చుడు దోరణే చూపుతూ వస్తోంది. ఇప్పుడు కూడా అదే దోరణిలో తెదేపా అధిష్ఠానం వైఖరి ఉంది. టికెట్టు విషయం తేల్చకపోయినా పార్టీ నేతలందరు ఒకే గొడుగు క్రింద పనిచేసేలా చర్యలు తీసుకోవడంలో కూడా కారణాలు ఏమైనా పార్టీ అధిష్టానం నాన్చుడుగానే ముందుకెళుతుంది. ప్రస్తుతం తెదేపా టికెట్టు కోసం రాజంపేటలో నలుగురైదుగురు ఎవ్వరి ప్రయత్నాల్లో వారున్నారు. అయితే ఈ నేతలెవ్వరి మధ్య సఖ్యత లేదు. రాజంపేట తెదేపా ఇన్‌ఛార్జ్ నామమాత్రమేనా అన్నట్టు పరిస్థితులున్నాయి. ఎందుకంటే ఇన్‌ఛార్జ్‌తో సంబంధం లేకుండానే తెదేపా నేతలు పార్టీ పేరుపై తమకు తోచిన రీతిలో పార్టీ కార్యక్రమాల మొదలు, నిరసనలు, ఆందోళనలు, ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ముందుకెళుతున్నారు. ఎవ్వరికి వారు తమకే టికెట్టు అన్నట్టు వ్యవహారం పార్టీలో నడుస్తుంది. వీరి వ్యవహారంలో ఎలాంటి ఆలోచనతో పార్టీ అధిష్ఠానం ఉందో అన్నది అంతుపట్టక పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. ఎవ్వరికి వారు విడిగా సఖ్యత లేకుండా, విడివిడిగా కార్యక్రమాలు చేసుకుంటూ పోతుండడం వల్ల రేపు టికెట్టు దక్కిన నేత పట్ల టికెట్టు దక్కని నేతల వైఖరి ఎలా ఉంటుందో అన్నదే వీరి ఆందోళనకు కారణం. అలాగే ఈ అంశం రాజకీయంగా కూడా చర్చకు దారితీస్తోంది. ఎందుకంటే టికెట్టు ఆశిస్తున్న నేతలకు మద్దతుగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు కూడా క్షేత్రస్థాయిలో విడిపోయారు. ఓ రకంగా చెప్పాలంటే రాజంపేటలో తెదేపా కార్యక్రమాలు ఎవరిష్టానుసారం వారు చేసుకుంటూ పోతున్నారు. ఇదే అదనుగా తీసుకొని నేతల మధ్య విబేధాలను పెంచి పోషించే వారు కూడా లేకపోలేదు. ప్రారంభదశలోనే పార్టీ అధిష్ఠానం అడ్డుకట్ట వేయకుంటే దేశం నేతల మధ్య విభేదాలు రోడ్డున పడే పరిస్థితులు లేకపోలేదు. నియోజకవర్గంలో పార్టీ టికెటు కేటాయింపు నామినేషన్లు మొదలైన తరువాత తేల్చిన సందర్భాలు తెదేపాలో ఉన్నాయి. ఇందువల్ల నష్టం జరిగిన విషయం తెలిసి పార్టీ అధిష్ఠానం టికెట్టు విషయంలో ఏదో ఒకటి తేల్చాలని, లేకుంటే ఏ కార్యక్రమం జరిగినా పార్టీ నేతలంతా కలసికట్టుగా నిర్వహించేలా ఆదేశాలివ్వాలన్నది పార్టీ నేతలు, కార్యకర్తలు అధిష్టానాన్ని ఓ రకంగా డిమాండ్ చేస్తున్నారు. ఓ రకంగా చెప్పాలంటే బహిరంగంగా బయటపడక పోయినా రాజంపేట తెదేపా నేతల్లో సఖ్యత అటుంచితే విభేదాలు కూడా తారాస్థాయికి రానున్న రోజుల్లో చేరనున్నాయి. పార్టీ నేతల మధ్య విభేదాలకు తావివ్వకుండా ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేసే విషయంలో అధిష్ఠానం సరైన దిశలో చర్యలు తీసుకోకపోతుండడం వల్లే విభేదాలు పెరిగేందుకు కారణమవుతున్నాయి. కొత్తగా పార్టీలోకి వచ్చి టికెట్టు ఆశిస్తున్న ఓ నాయకుడు పార్టీ నేతలందరిని కలుపుకునేలా ఐక్యతారాగ సమావేశం నిర్వహించే యోచనలో ఉన్నా ఈ నేతకు ఏ మాత్రం సహకారం లభిస్తుందా అన్నది అనుమానమే. ఆర్థికంగా బలవంతుడైన మరోనేత దూకుడుగా వివిధ రీతుల్లో కార్యక్రమాలు నిర్వహించుకుంటూ ముందుకెళుతున్నారు. మరో యువనేత తనదైన శైలిలో క్షేత్రస్థాయిలో కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ఇన్‌ఛార్జ్ ఇవేవి పట్టనట్టు తనదైన రీతిలో పోలింగ్ బూతుల ఏర్పాటు, ఓట్ల తొలగింపు తదిదర కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు నెట్టుకొస్తున్నారు. పార్టీ అధిష్ఠానం ఆలోచన ఈ నియోజకవర్గం విషయంలో ఏమై ఉంటుందా అన్న కోణంలో రాజకీయ చర్చ సాగుతోంది. టికెట్టు విషయంలో సాచివేత దోరణి, నేతలు ఎవ్వరికి వారన్నట్టు ఉన్న వ్యవహారంపై పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో కొత్త అభ్యర్థి అన్వేషణలో ఉందా అన్న అనుమానాలకు తావిస్తుంది. అయితే ఎన్నికలకు సమయమున్నందున ఇప్పుడే పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోయినా టికెట్టు విషయంలో ఓ క్లారిటీ ఇవ్వనందునే ప్రస్తుత పరిస్థితికి కారణమవు తోంది. అధికార వైసిపి అభ్యర్థి ఎంపికను బట్టి, ఇక్కడి కులాలు, వర్గాలు, జనసేన తో పొత్తు వ్యవహారం ఆధారంగా అభ్యర్థి ఎంపిక జరిపే యోచనలో అధిష్ఠానం ఉందా అని కూడాచర్చ సాగుతో ంది.

## పట్టణానికి తలమానికం వైఎస్ఆర్ మున్సిపల్ సభాభవనం



**రాయచోటి రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త:** రాయచోటి పట్టణానిక వైఎస్ఆర్ మున్సిపల్ సభాభవనం తలమానికంగా నిలుస్తుందని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గరీష పీఎస్‌లు పేర్కొన్నారు. రూ.2.40కోట్ల నధులతో నిర్మించిన వైఎస్ఆర్ మున్సిపల్ సభాభవనం ప్రారంభంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, కలెక్టర్లు పాల్గొన్నారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలతో భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపల్ చరిత్రలో నేడు ఒక సువర్ణ అధ్యాయాన్ని లికించుకుందన్నారు. మంచి సభాభవనం కావాలని కల ఉండేదన్నారు. గత ఐదేళ్ల క్రితం సభాభవనాన్ని సుందరంగా నిర్మించారని అదే తరహాలో రాయచోటి మున్సిపల్ సభాభవనాన్ని నిర్మించుకోవాలని తలంచిన కల నేడు సాకారమైందన్నారు. పట్టణంలో మౌలిక వసతులు రోజు రోజుకు మెరుగుపడుతున్నాయన్నారు.

**ఎమ్మెల్యే, కలెక్టర్లకు ఘన స్వాగతం..**

వైఎస్ఆర్ మున్సిపల్ సభాభవన ప్రారంభానికి విచ్చేసిన శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలకు మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, కౌన్సిలర్లు, కమిషనర్ గంగాప్రసాద్‌ల ఆధ్వర్యంలో పూర్ణకుంభ స్వాగతం పలికారు. గజమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి స్వాగత రంగవల్లులు చూడముచ్చటగా తీర్చిదిద్దారు.

## సంతృప్త స్థాయిలో పరిష్కారం అందాలి



**వేంపల్లె, నవంబర్ 15, ప్రభాతవార్త :** మండలస్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీదారులకు పారదర్శకంగా, సంతృప్తస్థాయిలో నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామరాజు అధికారులకు సూచించారు. బుధవారం వేంపల్లె మండల పరిషత్ సభా భవన్‌లో మండల స్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామరాజుతో పాటు జేసీ గణేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టరు మౌర్య భరద్వాజ్, పులివెందుల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డిప్యూటి కలెక్టరు ప్రత్యూషలు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్థానిక సమస్యలు సచివాలయ పరిధిలోనే పరిష్కారం కావాలన్నారు. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించే దిశగా.. మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించడం జరుగుతోందన్నారు. గ్రామస్థాయి సమస్యలు, మండలస్థాయిలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరిష్కారం అందించే దిశగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు స్పష్టంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తెలిపారు. అన్నిశాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సమస్యలను నేరుగా సంబంధిత అధికారులే పరిష్కరిస్తారని, స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులను వేగవంతం చేయండి



**రాయచోటి రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో శరవేగంగా రూపుదిద్దుకుంటున్న క్రికెట్ స్టేడియాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని పనులను నాణ్యతగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష్ పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన రాయచోటి మండలం పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామ పంచాయతీ నక్కలవాండ్లపల్లె వద్ద నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ల్యాండ్ స్కేమింగ్, స్టేడియం సరిహద్దుల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణం ఏర్పాటు, స్టేడియం ప్రధాన పెవిలియన్ భవన నిర్మాణ ప్రగతి స్టేడియం నుంచి ప్రధాన రోడ్డు నిర్మాణం తదితర పనులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే 20 అడుగుల మేర ప్రత్యేక రహదారి ఏర్పాటు చేయాలని అక్కడి గ్రామస్థులు కలెక్టరు దృష్టికి తీసుకెళ్లడంతో వారి సమస్యను సానుకూలంగా స్పందించిన ఆయన సరిహద్దు వెలుపల 20 అడుగుల మేర ప్రత్యేకంగా రహదారి ఏర్పాటు చేసి వారు పొలాలకు వెళ్లేందుకు వీలుగా రహదారి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

కలెక్టరేట్ వెనక వైపున కలెక్టర్ బంగ్లా కొరకు ఇటీవల భూమి పూజ చేసి మొదలు పెట్టిన బంగ్లా నిర్మాణ అభివృద్ధి పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివిధ అంశాలలో అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ప్రధాన రహదారి నుంచి కలెక్టర్ బంగ్లా నర్మాణ ప్రాంతం వరకు వెంటనే ప్రహరీగోడ ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రేమంతకుమార్, రెవెన్యూ ఆర్‌అండ్‌బీ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాల తనిఖీ

**బద్వేలు అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం పాఠ్యపుస్తక ముద్రణాలయ సంచాలకులు రవీంద్రనాథ్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దగ్గర ఉన్న టెక్ట్‌బుక్స్ మరియు వర్క్ పుస్తకాలను పరిశీలించారు. వివిధ రకాల టైటిల్స్ ను, వాటి పేర్లను ఆయా క్లాసులలోని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్‌సీఈఆర్‌టికి, ఇతర పుస్తకాలకు గల తేడాను వివరించారు. పుస్తకాల అందజేయడంపై ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. చిన్న చిన్న అసౌకర్యాలను అధిగమించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాల ఎస్ఎస్ ఎ పథక సీఎంఓ దశరథరామిరెడ్డి, జిల్లా ప్రభుత్వ డి బుక్ డిపో మేనేజర్ రామాంజనదేవి, ఇన్‌చార్జి హెచ్ఎం కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల అక్రమ అరెస్టును ఖండించి న మాజీ ఎమ్మెల్యే

**బద్వేలు, నవంబర్ 15 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నాయకులైన ఉక్కు ప్రవీణ్ , బీటెక్ రవిలను అక్రమంగా అరెస్టఉ చేయడం దురదృష్టకరమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జిరోశన్నలు ఖండించారు. పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఉక్కు ప్రవీణ్ ప్రజలలో ఆదరణ పొందుతుండడంతో తట్టుకోలేక రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ అరెస్టుకు పాల్పడ్డారన్నారు. అలాగే తెలుగుదేశం పులివెందుల బీటెక్‌రవిని అడ్డగించి అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిడం దురదృష్టకరమన్నారు . పులివెందులలో బీటెక్ రవికి నానాటి పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక వైసీపీ నాయకులు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని దీని వలన ప్రజలలో ఆదరణ పెరుగుతుందే తప్ప తగ్గదన్నారు. అక్రమ అరెస్టులు ఏమి కావని, వైసీపీ నాయకులుపైశాచిక ఆనందంతో రాజకీయంగా నాయకులను ఎదుర్కోలేక ఈ విధంగా అడ్డదారిన భయభ్రాంతులకు గురిచేసేలా అడ్డదారులు తొక్కడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎప్పుడు జరిగిన సంఘటనను బయటకు తీసి అరెస్టు చేయడం ప్రభుత్వానికి తగదని ఇప్పటికైనా పోలీసులు ఆలోచించి ముందడుగు వేయాలన్నారు.

## బీసీ భవనానికి స్థలం కేటాయించాలంటూ ఎంపీకి వినతి

**బద్వేలు, నవంబర్ 15 ప్రభాతవార్త :** బద్వేలులో బీసీ భవనానికి 2 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఎంపీ అవినాష్ రెడ్డికి బద్వేలు బీసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో 56 శాతం ఉన్న వెనుకబడిన కులాల వారికి సరైన భవనం లేదని వెనుకబడిన కులాలందరూ ప్రభుత్వాలకు మద్దతు తెలుపుతున్నా గుర్తింపు రావడం లేదని బీసీ భవన నిర్మాణ సాధన కమిటి సభ్యులు గురుమూర్తి, వెంకటరమణ, అన్సార్‌బాష , శ్రీనివాసులు, చెంచయ్య, రజనీకాంత్, రెడ్డెయ్య, బ్రహ్మయ్య, తదితరులు అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరలో బద్వేలులో బీసీ భవనానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రొటోకాల్ పాటించలేదు... ఎస్‌సి అనే వివక్ష?

**పుల్లంపేట, నవంబరు 15 ప్రభాతవార్త :** విద్యాశాఖ అధికారులు ప్రొటోకాల్ నిబంధనలను పాటించకుండా ఎస్‌సి వివక్ష చూపారని ఎపి ఎస్‌సి వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మడగలం శ్రీనివాసులు అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పుల్లంపేట మండల కేంద్రంలోని సభ హైస్కూల్లో రాష్ట్రస్థాయి సమగ్ర బ్యాండ్ పోటీల నిర్వహణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొటోకాల్ ప్రకారం విద్యాశాఖ అధికారులు నిబంధనలను పాటించకుండా తనను ప్రభుత్వపరంగా జరిగే కార్యక్రమాలకు పిలవలేదని ఆయన పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇన్విటేషన్ కార్డులో కాని తనపేరు లేకపోవడం, ఇన్విటేషన్ ఇవ్వకపోవడం నిబంధనలకు విరుద్ధంగా అవమానించారని అన్నారు. అలాగే స్థానిక సర్పంచ్‌ను కూడా ప్రొటోకాల్ పాటించకుండా సమావేశానికి ఆహ్వానించకుండా అవమానించారని ఆయన కలెక్టర్‌కు పంపిన ఫిర్యాదు పత్రంలో వివరించారు. సంబంధిత అధికారులను విచారించి ప్రొటోకాల్ ప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని మడగలం శ్రీనివాసులు ఆ ఫిర్యాదులో జిల్లా కలెక్టర్‌కు వాట్సాప్ ద్వారా పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## గ్రంథాలయంలో బాలికల పుస్తక పఠనం

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త :** రైల్వేకోడూరు పట్టణంలోని గ్రంథాలయం నందు బుధవారం బాల బాలికలకు పుస్తక పఠనాన్ని గ్రంథాలయ అధికారి ఎన్.శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న బాల బాలికలు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని మేధోసంపక్తిని సంపాదించుకోవాలని ఆయన వారికి సూచించారు. గ్రంథాలయంలో దొరకని పుస్తకాలు ఉండవని, ముఖ్యంగా విద్యకు, మేదస్సుకు గ్రంథాలయం పుట్టినిల్లు అని శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## బీటెక్ రవి అరెస్టు పిరికిపంద చర్య



**వేంపల్లె, నవంబర్ 15, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవిని మంగళవారం అరెస్టు చేసి జైలుకు పంపించడం పిరికిపంద చర్య అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌కు ఓటమి ఫోబియా, ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారన్నారు. దొంగలు పడ్డ ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లుయిందన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్య బద్దంగా పాలన అందించాలని ముఖ్యంత్రిని కాంగ్రెస్ పార్టీ సూచిస్తోందన్నారు.

## జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం



**వేంపల్లె, నవంబర్ 15, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనరు చంద్ర ఓబుళ‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. బుధవారం వేంపల్లెలోని ఒకటవ సచివాలయంలో వైనీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు బుద్ధిచెప్పి అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్‌ఆర్‌సీపీకి పట్టం కట్టాలని ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఒకటవ సచివాలయం పరిధిలో రూ.26.3కోట్లు సంక్షేమం, అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హజ్‌హౌస్ రాష్ట్ర కమిటి డైరెక్టరు మునీర్‌బాషా, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు నసీంబాషా, బికారి, ఆదినారాయణ, వెంకటేష్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం



**పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్త:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు , అనధికారులు ప్రశాంత వాతావరణంలోసభ నిర్వహించారు. అయితే వివిధ రకాల సమస్యలపై కొంతమంది సర్పంచిలు, ఎంపీటీసీలు, ఫిర్యాదులు చేశారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్, సచివాలయం సిబ్బంది సకాలంలో ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని పలువురు ప్రజా ప్రతినిదులు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్నందున సర్పంచిలకు గౌరవ వేతనం సకాలంలో అందించేందుకు కషిచేయాలనిఅధికారులకు సూచించారు. అలాగే పేద ప్రజలకు పంపినీ చేస్తున్న ఇంటి పట్టాల పంపినీలో సంబంధిత హౌసింగ్ అధికారులు సమన్వయపరుచుకుని రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో చర్చించి పేద ప్రజలకు జగనన్నఇళ్లు మంజూరు విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోకపోతే అధికారులపై ఎంపీ, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా తహశీల్దారు ధనుంజయులు మాట్లాడుతూ ఇప్పటికే పీలేరులో పేద ప్రజల కోసం సుమారు12వేలు పై చిలుకు జగనన్న పట్టాలు పంపినీ చేశామని ఈనెలాఖరు లోపల ఎంపీ, ఎమ్మెల్యేలతో చర్చించిన అనంతరం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరో 6వేలు పట్టాలు పంపినీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ కుట్రలో భాగంగానే బీటెక్ రవి అక్రమ అరెస్టు



**వేంపల్లె, నవంబర్ 15, ప్రభాతవార్త :** తెదేపా పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి బీటెక్ రవిని అక్రమ అరెస్టు చేయడం దారుణం అని తెదేపా మైనార్టి కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్ అన్నారు. వేంపల్లెలో బుధవారం టీడీపీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం జగన్ కడప జిల్లా పర్యటన తరువాత ఈ జిల్లాలో ఇలాంటి అక్రమ కేసుల పరంపర కొనసాగుతోందన్నారు. ఇటీవల ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపారని, మరుసటి రోజే బీటెక్‌రవిని అరెస్టు చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కక్షపూరిత చర్యలను మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ ఎంపీటీసీ సంటెన్న, చంద్రమౌలినాయుడు, మైనార్టి పార్లమెంట్ కార్యదర్శి పూల అల్లాబకాష్, పి.వి.రమణ, గోటూరు నాగభూషణం, మైనార్టి మండల ఉపాధ్యక్షుడు షేక్ ఇలియాస్, మండల మైనార్టి ప్రధాన కార్యదర్శి మహబూబ్‌షరీఫ్, కోనేటి మహేష్, మహబూబ్‌బాషా, అల్లాబకాష్, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మకరతోరణం వితరణ



**పులివెందుల, నవంబర్ 15, ప్రభాతవార్త :** పులివెందులలోని భ్రమరాంబ శ్రీమిట్టమల్లేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం నొస్సం వెంకట రామసుబ్బారెడ్డి, వరలక్ష్మి దంపతులు శ్రీమిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయంలో వెలసిన పార్వతిదేవికి మకరతోరణాన్ని సమర్పించారు. వీరికి ఆలయ పూజారులు రుద్రస్వామి, శివస్వామిలు పూజలు నిర్వహించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుడి ఆలయ ఛైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, పాలక మండలి సభ్యుడు పొట్టిపాటి మాధవాచారి, ఆలయ ఈవో వెంకట రమణలు పాల్గొన్నారు.

## వైసీపీ, సీపీఎం పార్టీల నుంచి 250 కుటుంబాలు టీడీపీలో చేరిక



**కడప వైద్యవిభాగం, నవంబరు 15, ప్రభాతవార్త:** నగరంలోని 4వ డివిజన్‌లో బుధవారం బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్, ఆవుల వెంకటేష్ ఆధ్వర్యంలో సుమారు 250 కుటుంబాలు తెదేపాలో చేరారు. అంతకు ముందు 4వ డివిజన్‌కు సంబంధించి పార్టీ కార్యాలయాన్ని శ్రీనివాసులరెడ్డి, మాధవిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కొండారెడ్డిలు ప్రారంభించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఈ డివిజన్‌లో పర్యటిస్తున్నప్పుడు స్థానికంగా మౌలిక వసతులు పరిశీలించామని రోడ్లు కూడా లేని దుస్థితి గుర్తించామన్నారు. ఈ డివిజన్ నుంచే కడప నగర మేయర్ ప్రాతినిదనయం వహిస్తున్నా మౌలిక వసతులు లేకపోవడం దురదృష్టకరమన్నారు. వైసీపీ నుంచి చల్లా రాజా, పులి వెంకట సుబ్బయ్య, అరుణ్, కొమ్మలపాటి భాస్కర్, ట్రాక్టర్ నరసింహులు, సీపీఎం నుంచి బుడబుక్కల రమణ, తిరుపాల్, శివ, ఏడుకొండలు, పసుపులేటి వినోద్‌కుమార్, శ్రీను, గోవింద్, బాబు, సుజాత, శ్రీదేవి, రామసుబ్బమ్మ, మహిళలు పెద్దఎత్తున పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.46వ డివిజన్‌లో వంద కుటుంబాలు పార్టీలో చేరిక 46వ డివిజన్‌లో శ్రీనివాసరెడ్డి, మాధవిరెడ్డిల ఆధ్వర్యంలో జాకీర్ హుసేన్, యువత దాదాపు వంద కుటుంబాలు భారీ ఎత్తున తెదేపాలోకి చేరారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి వారికి తెదేపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## సీపీఐ నిరసన దీక్షను జయప్రదం చేయండి



**పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్త:** కష్ణజలాల పున:పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దుచేయాలని, రాష్ట్రంలో కరువు పీడిత మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని నవంబరు 20, 21న సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు 30 గంటలు నిరసన దీక్షలును జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యద్శ టీఎల్ వెంకటేష్ కోరారు. బుధవారం స్థానిక పీలేరులో దీక్ష గోడపత్రికలను సీపీఐ నాయకులు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కష్ణానది నీటి వివాదాలపై ఏర్పాటైన ఐరావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రాజెక్టుల వారీగా 811 టీఎంసీలు కేటాయించగావిభజన అనంతరం ఆంద్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు వాడుకుంటున్నాయన్నారు. మిగులు జలాలను వాడుకునే వెసులుబాటును బ్రిణేష్‌కుమార్ కాలరాయడంపై సుప్రీంకోర్టులో నడుస్తోందన్నారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా బ్రిజేష్‌కుమార్ తీర్పు అమలులోకి రాకుండానే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఓట్ల రాజకీయాల కోసం రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను జఠిలం చేసి లబ్ది పొందాలని చూస్తుందన్నారు. అందుకోసంఎన్నికలను దష్టిలో ఉంచుకుని అనుమతి లేని కేటాయింపులు లేని ఎగువ భద్ర ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించి, కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు. త్వరలో తెలంగాణలో ఎన్నికలు జరుగుతున్నందువల్ల ఎన్నికల్లో లబ్ది పొందాలన్న సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం కష్ణ నీటి నినాదాలపై 4 రాష్ట్రాల మధ్య సమస్య పరిష్కారం కాకముందే రెండు రాష్ట్రాల మధ్య ఉన్నపంపినీ చేసేందుకు తిరిగి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కట్టబెట్టడం వెనుక ఆంద్రరాష్ట్రానికి అందులో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. కేంద్రంలో బాజాపా విభజన చట్టంలో పొందుపరిచిన హామీలకు తిలోదకాలు ఇచ్చి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు ఈకార్యక్రమంలో సీపీఐ పీలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు వెంకటేష్ సాలమ్మ, చిన్నప్ప,కష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, నవంబరు 15 ప్రభాతవార్త:** సిద్దార్థ ఇన్‌స్టిట్యూట్ వ్యవస్థాపకులు యనమల సిద్దార్థ యాదవ్ జ్యోతిల కుమారుడు యనమల సిద్దార్థ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం ఇక సీతాఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మదర్‌థెరీసా సేవా వద్దాశ్రమంలో వద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, శ్రీనివాసులురెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు రాజేష్ పాల్గొన్నారు.

## పీలేరులో 5 మందికి అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారాలు



**పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్త:** 2023 సంవత్సరానికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవన సాఫల్యపు రస్కారాలను వివిధ రంగాలకు చెందినఐదుగురు పీలేరు వాసులు అందుకున్నారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్సు ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి ఆఫీసర్సు క్లబ్‌లో జరిగిన ఈపురస్కారాల ప్రధానోత్స వంలోజరిగిన ఈ పురస్కారాల ప్రధానోత్సవంలో పీలేరుకు చెందిన ప్రముఖ బహుబాషా అంతర్జాతీయ కళాకారుడు పాత్రికేయులు షేక్ ఖాదర్‌బాషా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ మొదటి మహిళాకార్యదర్శి, కళాకారిణి గండికోట ప్రమీళ, కూడిపూడి నత్యకళాకారిణి పాలగిరి హరిత, ప్రముఖ ఆర్గానిక్ వ్యవసాయ ప్రోత్సాహక ఆదర్శ రైతు బోదేషావలి, దశరథరెడ్డి, ఈకార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్సు సంస్థ ఫౌండర్, ఛైర్మన్ డాక్టర్ సరోజమ్మ లీగల్ అడ్వయిజర్ శ్రీరామ్‌కుమార్, కార్యక్రమ అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదరంనాయుడు, నరహరి, దశరథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రమేష్‌నాథ్, రాఘవరెడ్డి, నాగరాజు, సత్యనారాయణ రాజు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అందని ద్రాక్షలా మారిన ఇసుక



**పీలేరు, నవంబరు15 ప్రభాతవార్త:** గుర్రంకొండ వైకాపా నాయకులు భూ ఆక్రమణలు, అక్రమ ఇసుక రవాణా, ఏరులై పారుతున్న కల్తీ మద్యం లాంటి అసాంఘిక కార్యకలపాలు ప్రజల్లోకి తీసుకెలుతున్నందుకే తెదేపా నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదుచేసి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపట్టారు. ఆయన గర్రంకొండ మండలంలోని మధు కళ్యాణ మండపంలో తెదేపా శ్రేణులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాలు గ్రామ అధ్యక్షులు, కస్టమర్లు, యూనిట్ ఇన్‌చార్జిలు బూత్‌కన్వీనర్లు బూతు ఏజెంట్లతో సమావేశమైయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు బలహీనులపై దాడులువైకాపా నాయకులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని ప్రశ్నించే వారిని అణగద్రొక్కుతున్నారన్నారు. అధికారంలో ఉంది కదా అంటే పెత్తనం చెలాయిస్తున్నారని అధికారం శాశ్వతం కాదని, ప్రజాసేవ, చేయూత అభివద్ధిఅనేది ముఖ్యమని హితవు పలికారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పేదలు, బడుగు బలహీన వర్గాలు మధ్య తరగతి కుటుంబాల సంక్షేమం కోసం తెదేపా ప్రవేశపెట్టనున్న పథకాలు వివరించేందుకు కరపత్రాలతోప్రజల్లోకి ప్రచారానికి రానున్నట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో ఇసుక కార్మికులకు అందని ద్రాక్షలా మారిందని లక్షల కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలునిత్యావసరాలు పెంచి పేదల నడ్డి విరిచారని, నిరుపేదలకు రూ.5కే అన్నం పెట్టే అన్న క్యాంటీన్ లు మూసివేస్తూ పుణ్యం కట్టుకుని ఏముఖం పెట్టుకుని ప్రజల్లోకి పోతారని ప్రశ్నించారు.

## 20 లీటర్ల సారా స్వాధీనం- ఒకరు అరెస్టు



**కేవి.పల్లె, నవంబరు 15 ప్రభాతవార్త:** పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్‌కు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని రెడ్డివారిపల్లె కాలనీ గ్యారంపల్లె గ్రామం వద్ద దాడులు చేయగా అదే గ్రామానికి చెందిన జానకిరామ్ వద్ద 20 లీటర్ల సారాయి కలిగి ఉండగా బుధవారం అరెస్టుచేసి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామన్నారు. ఈదాడులలో పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య, సిబ్బంది మునిసుందరం, సుధాకర్, బాలకష్ణలు పాల్గొన్నారు.

## ప్రకతి వ్యవసాయ శాస్త్రవేత్త బోదేషావలికి పురస్కారం



**పీలేరు, నవంబరు 15 ప్రభాతవార్త:** స్థానిక ప్రకతి వ్యవసాయ శాస్త్రవేత్త బోదేషావలిని బుధవారం తిరుపతిలోని ఆఫీసర్సు క్లబ్‌లో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జీవనసాఫల్య పురస్కారాన్నిఅందజేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి ఆచార్య గార్లపాటి దామోదరం నాయుడు అధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్య అతిథులుగా ఎం. భాస్కర్‌రెడ్డి, తితిదే విద్యాసంస్థల విద్యాశాఖాధికారి డైరెక్టర్ భారతీయ విద్యాభవన్ కందుల నరహరిఛైర్మన్ రీచ్‌గ్లోబల్ ట్రస్టు శ్రీమతి గంగవరపుశ్రీదేవిలు వ్యవహరించారు. సంస్థాపకురాలు , అధ్యక్షురాలు సరోజమ్మ మాట్లాడుతూ అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఏటా ఆయన జన్మదిన సందర్భంగా వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని గుర్తించి వారిని సన్మానించడం లక్ష్యంగా ఉంచుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రముఖులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెదేపా టికెట్ కోసమే వైసీపీ ప్రభుత్వం పై వరద విమర్శలు



**ప్రొద్దుటూరు, నవంబరు 15 ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరా జులురెడ్డి తెదేపా టికెట్ కోసం రైతుల ప్రయో జనాల కోసమే వాడుతున్నట్లు నటిస్తు న్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసా ద్‌రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఛైర్‌పర్సన్ చాంబర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో టిక్కెట్లు ఆశిస్తున్నా నంద్యాల వరదరాజులు రెడ్డి వైసీపీ ప్రభుత్వం పై చౌకబారు విమర్శలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. జగన్ ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదని ఎలాంటి ప్రయోజనాలు చేకూర్చలేదన్న వరద వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు నాయకత్వంలో రైతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి రైతుకుచంద్రబాబు గురించి తెలుసునన్నారు. అలాంటి నాయకులు మేలు చేస్తాడని వరద చెప్పడం హాస్యాస్పదమన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాలెం మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 6544, రబిలో 5319 ఎకరాలు సాగు చేశారన్నారు. ఖరీఫ్ సీజన్‌లో చేసిన సాగుకు ఈక్రాప్ చేయడం పూర్తయిందన్నారు. రబీలోసాంకేతిక కారణం వల్ల ఈక్రాప్ చేయలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతులకు నష్టపరిహారం నమోదు చేసిన నెలలోగా నగదు చెల్లించిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో నమోదుచేసిన రెండు మూడు ఏళ్లకు గాను నష్టపరిహారం వచ్చేది కాదని విమర్శించారు. చంద్రబాబు పాలనలో రాజుపాలెం మండల రైతులకు వైసీపీ ఎంపీఅవినాష్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో నష్టపరిహారం తెప్పించిన సంగతిని గుర్తుచేశారు. రాజుపాలెంలోని సాగు పొలాలకు యధావిధిగా రాజోలు నుంచి 70 శాతం నీరు అందించామని ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌తో చర్చించి 30శాతం నీరు అందించడానికి మైలవరం ద్వారా నీటిని పంట పొలాలకు తరలిస్తున్నామన్నారు. గతంలో మైలవరం నుంచి ఎన్నడునీటిని తరలించిన దాఖలాలు లేవన్నారు. ఆఘనత దక్కిందన్నారు. వ్యవసాయం మీద జగన్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి మక్కువ కారణంగానే ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి ద్వారా సెనగ విత్తనాలు 6080 క్వింటాళ్లు 40 శాతం సబ్సిడీతో పంపిణీ చేశామన్నారు . రైతులకు మేలు చేకూర్చడంలో జగన్ ప్రభుత్వం వరదతో పాఠాలు చెప్పించుకునే అగత్యం లేదన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి రాయలసీమ పోలీసు కంప్లయింట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగశేషారెడ్డి, కౌన్సిలర్లు వర్లకూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## బీటెక్ రవి అక్రమ అరెస్టు హేయమైన చర్య

**ప్రొద్దుటూరు, నవంబరు 15 ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్సీ పులివెందుల తెదేపా ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి అలియాస్ బీటెక్‌రవి ని పోలీసులు మఫ్టీలో వచ్చి ఉగ్రవాదులు అదుపులోకి తీసుకునే విధంగా వ్యవహరించడం హేయమైన చర్యగా రాష్ట్ర తెదేపా నాయకులు సీఎం సురేష్‌నాయుడు అభిప్రాయపడ్డారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని విమర్శించారు. అందులోభాగంగా రాష్ట్ర నాయకులు చంద్రబాబు నుంచి నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జిల వరకు తప్పుడు కేసులు నమోదుచేసి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. గత పది నెలల క్రితం లోకేష్ కడపకు రాక సందర్భంగా ఎయిర్‌పోర్టులో పోలీసులతో వాగ్వాదం చేసిన బీటెక్ రవి పై కేసు నమోదు చేసినట్లుఇంతవరకు తెలియదన్నారు. చాలాసార్లు సమస్యలపై జిల్లా ఎస్పీని కలిసిన సందర్భాలు నాఅరెస్టు చేయలేదన్నారు. గత రాత్రి 9 గంటల సమయంలో మఫ్టిలో ఉన్న పోలీసులు సినీఫక్కీలో బీటెక్ రవిని అరెస్టు చేసి 333 సెక్షన్ కింద 9వలబుల్ కేసు నమోదుచేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే తెదేపా నాయకులపై అక్రమ కేసులు నమోదుచేస్తూ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెదేపా అధినాయకులు నుంచిఇన్‌చార్జిల వరకు అక్రమ కేసులతో దుర్మార్గంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పులివెందుల నియోజకవర్గంలో తెదేపాకి వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక జగన్ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. జిల్లాలో కరువు తాండవం చేస్తున్న జిల్లా వాసుగా సీఎం జగన్ స్పందించలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పత్రిక సమావేశాలు తప్ప రైతుల భాగోబులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ బీటెక్ రవిపై అక్రమ కేసులు నమోదుచేసి ఒక ఫ్యాక్షనిస్టు వలె వ్యవహరిస్తూ పోలీసులు అరెస్టుచేసిన తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. చరిత్రలో ఎందరో సీఎంలు చూశామని ఇలాంటి సీఎంని చూడలేదన్నారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదుచేసి అరెస్టులు చేసి కక్షసాధింపులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జగన్‌తీరు మార్చుకోవాలని లేదంటే రాబోయే ఎన్నికలలో ప్రజలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈసమావేశంలో రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి వి.ఎస్.ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన

**లక్కిరెడ్డిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన సాగుతోందని వైఎస్‌ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లె మండలం పందిళ్లపల్లెలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ సీఎం జగన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాలుగున్నరేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి పథకాల ద్వారా రాష్ట్రాన్ని సీఎం జగన్ ప్రగతి పథంలో నడిపిస్తున్నారని ఆయన పాలనను కొనియాడారు. ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమం ద్వారా సీఎం సేవలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గెలిపించి మరింత అభివృద్ధి, సంక్షేమం పొందాలన్నారు. అనంతరం అన్నమయ్య జిల్లా ఎంపీపీ సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి రాయచోటి జిల్లా చేయడంతో పాటు రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎ.రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మాజీ ఎంపీటీసీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచులు బాబు, వెంకట నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఉదయగిరి ఎల్లమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ రాజారెడ్డి, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, మల్‌రెడ్డి, ఢిల్లీ విశ్వనాథరెడ్డి, లక్ష్మీరెడ్డి, కృష్ణ భాస్కర్‌రెడ్డి, బాబురెడ్డి, శేఖర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, వెంకటరమణ, శివ, సాహెబ్, తన్వీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ, గ్రామ వాలంటీర్లు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవార్డు గ్రహీతలకు ఎమ్మెల్యే అభినందనలు



**మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అబ్దుల్‌హాక్ జాతీయ అవార్డు, లైవ్‌టైమ్ అచ్చూర్‌మెంటు అవార్డు అందుకొన్న బాబాపకృద్దిన్, పఠాన్ మహమ్మద్‌ఖాన్‌లను బుధవారం ఎమ్మెల్యే నవాజ్‌బాషా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉర్దూబాషాపతి, మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషిచేస్తొందన్నారు. ఇందులో భాగంగానే జాతీయ విద్యాది నోత్సవం రోజున పట్టణానికి చెందిన ఇద్దరికి అవార్డులు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. ఉర్దూబాషాభివృద్ధికి మరింత కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం విజయభారతి హైస్కూల్‌లో కరస్పాంటెండ్ డాక్టర్ సేతు, బిజెపి జాతీయ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ అజంతుల్లాఖాన్‌లు అవార్డు గ్రహీతలను సన్మానించారు.

## తెలంగాణ ఎన్నికల్లో మదనపల్లె నాయకులు ప్రచారం

**మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మదనపల్లె పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం హైదరాబాద్‌లోని పాతబస్తీ ఎంఐఎం అసదుద్దీన్ ఓవైసి ప్రాతినిత్యం వహిస్తున్న చంద్రాయునిగుట్ట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న బోయ నగేష్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెడ్డిసాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడం ఖాయమన్నారు. అదే విధంగా 2024 ఎన్నికల్లో కేంద్రలో కూడా కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యాన్‌పేస్టు ఓటర్లను ఆకర్షిస్తొందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేంద్రరెడ్డి, మహబూబ్‌ఫీర్, గుల్సన్, క్రాంతి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రతపై ర్యాలీ

**మదనపల్లెక్రైం, నవంబర్ 15 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నోపాఠశాల మొదటి బ్రాంచ్‌లోని విద్యార్థులు బుధవారం రోడ్డు భద్రతపై పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి సంఘీభావంగా సిఐ క్రిష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమ నిబంధనలు చాలామంది ప్రయాణీకులు ఉల్లంగిస్తున్నారని వారికి అవగాహన కల్పించడంలో శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు, యాజమాన్యంనిర్వహిసిఉ్తన్న సేవ్‌ఆవ్‌రోడ్డు అన్న కార్యక్రమం అందరికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు బైక్‌లు నడపడం వంటివి చేయరాదన్నారు. చైతన్య విద్యాసంస్థలు ప్రతి నెల ఓ నూతన కార్యక్రమంతో సమాజానికి అవగాహన కల్పిస్తు గుర్తు చేస్తున్నామన్నారు. సంస్థ ఏజిఎం సురేష్ విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ప్లకార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి దర్మరాజు వేషాదారణతో ధీరజ్ అనే విద్యార్థి పలువురిని ఆకట్టకొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అనీల్‌కుమార్, సిబ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి జనసైనికునికి పార్టీ అండగా ఉంటుంది



**మదనపల్లె, నవంబర్ 15 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ప్రతి జనసైనికునికి అండగా ఉంటుందని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. ఇటీవల పార్టీ క్రీయాశీలక సభ్యులు ఈశ్వరయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈశ్వరయ్య కుటుంబానికి పార్టీ అండగా నిలిచి అతని సతీమణి రెడ్డమ్మకు పార్టీ అధిష్టానం నుంచి రూ.50వేలు చెక్ అందజేశారు. ఈ చెక్కును బుధవారం అడపా సురేంద్ర, గంగారపు రాందాస్‌చౌదరి చేతుల మీదుగా రెడ్డమ్మకు అందించారు. ఈ కార్యమ్రకంలో జంగాల శివరామ్, గ్రానైట్‌బాబు, రెడ్డమ్మ, నారాయణస్వామి, పవన్‌శంకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గంగులప్ప, నరసింహా, సుధాకర్, హరి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుమంది పేకాటరాయుళ్ళు అరెస్టు

**ములకలచెరువు, నవంబర్ 15 ప్రభాతవార్త :** పేకాట ఆడుతున్న ఆరుమందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. పోలీసులు కథనం మేరకు వివరాలిలావున్నాయి. మండలంలోని చౌడసముద్ర సమీపంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ తమ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఆరుమందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.30,480లు స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గాయత్రి మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా పేకాట, కోడిపందెం ఆడితే సమాచారం ఇవ్వాలని సూచించారు.

## కురబలకోటలో కేంద్రబృందం పర్యటన



**కురబలకోట, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలో కేంద్ర సచివాలయం నుండి ఆరుమందితో కూడిన కేంద్రబృందం బుధవారం మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో అంగళ్ళు, బ్రాహ్మణోడ్డుపల్లెలో స్వామిత్వ కార్యక్రమాన్ని క్షేత్రస్తాయిలో అమలను తనిఖీ చేయడం జరిగింది. కురబలకోటలో రెండు అంగన్‌వాడీ సెంటర్ల, చెత్తనుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఏ విధంగా కేంద్ర పథకాలు అమలు పరుస్తున్నారు. అదే విధంగా క్షేత్రస్తాయిలో వాటి ప్రభావం ఏ విధంగా ఉంది అనే విషయాలపై బృందం పర్యటించడం జరిగింది.

## 56వ గ్రంధాలయ వారోత్సవాలు



**కురబలకోట, నవంబర్ 15 ప్రభాతవార్త :** కురబలకోట మండలంలోని గ్రంధాలయంలో 56వ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంజ్ సుజాత పాల్గొని మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లో విజ్ఞానం, విద్య పెంచుకోవచ్చునని తెలిపారు. గ్రంధాలయ అధికారి చంద్రశేఖర్‌నాయక్ మాట్లాడుతూ గ్రంధాలను ఉపయోగించుకోవాలని పుస్తక విజ్ఞానాన్ని పెంచుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో పద్మావతమ్మ, ప్రసాద్, జడ్పిహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్‌ఓ-1గా బాధ్యతలు స్వీకరించిన హరిబాబు



**రామసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండదల కేంద్రంలోని రామసముద్రం-1 సచివాలయ పరిధిలోని విఆర్‌ఓగా హరిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో వాల్మీకిపురంలో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తానని తెలిపారు.

## పాలనలో తేడా చూడండి




**రామసముద్రం, నవంబర్ 15 ప్రభాతవార్త :** మండలంలోని మూగవాడి పంచాయితీఆలో జరిగిన వైనాట్ 175 కార్యక్రమంలో కేశవరెడ్డి, రాధారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు. బుధవారం మూగవాడి సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో లంచాలకు తావులేకుండా రాజకీయాలకు అతీతంగా వాలంటీర్లుచే సిఎం జగనన్న ఇంటి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. గతప్రభుత్వంలో ఏ పథకాలు వచ్చాయి. ఎలా అందాయి. ఈ ప్రభుత్వంలో ఎలా వచ్చాయి అని తేడా చూడాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కుసుమకుమారి, జడ్పిటిసి రామచంద్రారెడ్డి, కేవవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, కొండూరు క్రిష్నారెడ్డి, నందరెడ్డి, గెవన్న, నాగరాజు, వేణు, మునీర్, బాస్కర్ ఎంపిడిఓ నారాయణస్వామి, డిటి శ్రీనివాసరావు, సుధాకర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం



**చిన్నమండెం, నవంబర్ 15(ప్రభాతవార్త:** జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డి అన్నారు.బుధవారం దేవగుడిపల్లె సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు అవసరం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజల వద్దకు వెళ్లి నాలుగన్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పీ మాజీ వైస్‌ఛైర్మన్ దేవనాధరెడ్డి మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని 2024లో మరోసారి గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివ్య, పంచాయతీ సెక్రటరీ సుమిత్రమ్మ, సర్పంచ్, ఎంపీటీసీ, ఉపసర్పంచ్, కన్వీనర్లు గృహసారథులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రంకొండలో గ్రంధాలయ వారోత్సవాలు

**గుర్రంకొండ, నవంబర్ 15, ప్రభాతవార్త :** గుర్రంకొండలో గ్రంధాలయ వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రంధాలయాధికారిరెడ్డికుమారి అధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ నైనారు మధుబాల, కార్యదర్శిశర్మ ఆదేశాలతో 56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం రెండవరోజు వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుబ్రమణ్యం, బిడిసి వర్కర్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు 35 మంది విధ్యార్థులు పాల్గొన్నారు.

## వరదరాజులరెడ్డి రాజకీయ మనుగడకోసమే ఆరాటం

**రాజుపాళెం,నవంబరు15,ప్రభాతవార్త:**మండల పరిధిలోని 44వేలఎకరాల పొలంలో కేసిఆయకట్టు,మైలవరం ఆయకట్టు దాదాపు 17వేల ఎకరాలకు సాగునీరు అందించుటకు సాయశక్తులా కృషిచేసి అందించుతున్నాం మేము,మాఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి యంపి అవినాష్‌రెడ్డి సహకారంతో అని మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి అన్నారు.తీవ్ర వర్షాబావ పరిస్థితులలో కరువు ప్రభావం కనిపించుతుంటే రైతులను ఆదుకొనుటకు మేము మాప్రభుత్వం ఎంతవరకైనా ఆదుకోనుటకు సిద్దంగా ఉన్నామని,కేవలం రాజాకీయ మనుగడ కోసమే మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి రైతుల కష్టాలను తనకు అనుకూలంగా మార్చుకోవాలనే ఉద్దేశంతో భాధల్లో ఉన్న రైతులను పరామర్శించుతూ వారికోసం ఎదో చేస్తున్నట్లు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని,ఎమ్మెల్యే రాచమల్లు అభివృద్ధిని విమర్శించుతున్నారని,నాలుగేళ్ళ కనుమరుగైన రాజకీయ భవిష్యత్ కోసం,తన మనుగడను కాపాడుకోవటం కోసమే అని ఆయన విమర్శించారు.మండల పరిషత్ కార్యాలయంలోబుదవారం మండల ఉపాధ్యక్షులు వెలవలి నారాయణరెడ్డి ఇతర వైసిపి నాయకులు విలేఖర్ల సమావేశం నిర్వహించి మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి రైతుల పట్ల చూపుతున్న ప్రేమ ఇన్నాళ్ళు ఎక్కడకు పోయినదని,టిడిపి పాలనలో వర్షాలు లేక కరువతో అల్లాడిపోయి పంటలు సాగుచేయని రోజులలో కుందూనది ఎండిపోతే ఏమాత్రం రైతులకోసం ఓఎమ్మెల్యేగా పాటుపడ్డావని ప్రభుత్వం ద్వారా ఆదుకున్నావని విమర్శించారు.మండల కన్వీనర్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ ఎన్నడు రాజకీలలో బయటకనిపించని కొండారెడ్డి ఈ రోజు పర్యటనలు చేయటం ఓట్లకోసంమా,ఎమ్మెల్యేసీటుకోసమా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటరెడ్డి,మధుసూధన్‌రెడ్డి,గోనా వెంకటసుబ్బారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీనివాసులరెడ్డి,శివనాగిరెడ్డి శివశంకరరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులతో కిటకిటలాడిన గ్రంథాలయం



**దువ్వూరు, నవంబరు 15, ప్రభాతవార్త:** 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 2వ రోజు వివిధ పాఠశాలల విద్యార్థులతో గ్రంథాలయం కిటకిటలాడింది. ఎక్కువ మంది విద్యార్థులు అక్కడున్న పుస్తకాలు పఠించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు వివిధ రకాల పుస్తకాలు అందించి వీటిని చదవడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలుంటాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నలుగురు జూదరులు అరెస్ట్

**దువ్వూరు, నవంబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మీర్‌జగాన్‌పల్లెలో, అరుంధతీవాడలో జూదం ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని రూ.4250 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. వీరిని త్వరలో కోర్టుకు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు.

## జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి



**దువ్వూరు, నవంబరు 15, ప్రభాతవార్త:** గత నాలుగున్నర సంవత్సర కాలంగా సీఎం జగన్ పాలనలో ప్రతి ఇంటికి లబ్ధి జరిగిందని దువ్వూరు మండల పరిషత్ అధ్యక్షుడు కానాల జయచంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మీర్‌జగాన్‌పల్లె సచివాలయం పరిధిలో ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ పరిధిలోని కుటుంబాలకు ఏమేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. ప్రతి కుటుంబంలో అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, సున్నా వడ్డీ, రైతు భరోసా వంటి పథకాలు అందాయన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల గృహ సారథుల కన్వీనర్ శంకర్‌రెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ప్రగతి సాధ్యం



**రామాపురం, నవంబరు 15, ప్రభాతవార్త:** పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ప్రగతి సాధ్యమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాథరెడ్డి మండల పార్టీ కన్వీనర్ మాజీ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణలు అన్నారు. మండలంలోని చిట్టూరు పంచాయతీలో బుధవారం సాయంత్రం జరిగిన ఏపీకి సీఎం జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులకే ఆధారంగా జగనన్న పాలనలో సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని వారన్నారు. సచివాలయ పరిధిలో వివిధ పథకాల ద్వారా జరిగిన సంక్షేమాన్ని తెలిపి ప్రగతి బోర్డును జెండాను వారు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం మండలం ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ భవనాలు అందుకు సంబంధించిన అభివృద్ధి ముమ్మరంగా సాగుతోందన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేల కృషి ఫలితమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఉషారాణి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, సర్పంచ్ రామాంజులు, మాజీ సర్పంచ్ మురళీమోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ హరనాథరెడ్డి, అధ్యక్షుడు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వైసీపీ నాయకులు ఆదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నరసింహులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుంచి 18 వరకు శ్రీ సీతారాముల లక్ష్మణ హనుమంత సామెత శిఖర ప్రతిష్ట



**రామాపురం, నవంబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని ఏకలపల్లి గ్రామం కదిరివాండ్లపల్లి వీధిలో గురువారం నుంచి శనివారం వరకు సీతారామలక్ష్మణ హనుమంత సామెత శిఖర ప్రతిష్ట మరియు సీతారాముల కల్యాణోత్సవం జరుగుతుందని ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 16వ తేదీ ఉదయం గంగా మానసపూజ, ఆలయ ప్రదక్షిణ, యాగశాల ప్రవేశం, మహాగణపతి పూజ, షష్టిపూజ వాచకం, నాందిమాతృకో పూజ, పంచగవ్య ప్రతిష్టాపన జరుగుతుందన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేయడం జరుగుతు ందన్నారు. 17న ప్రాత:కాల పూజ, అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు, 18న ప్రసాద్యసం, నవరత్న పంచలోహ సాహిత్య మంత్రసానం, దేవతా మూర్తులకు శిఖర ప్రతిష్ట బంబ కల్యాణం, ప్రాణ ప్రతిష్ట అనంతరం అన్నదాన ప్రసాదాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

**రామాపురం, నవంబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని సుద్దమల్ల పంచాయతీ తుపల్లె పరిసర ప్రాంతాల్లోని వాగులు, వంకల్లో బుధవారం అక్రమంగా అదే గ్రామానికి చెందిన వసంత ఆంజనేయులు తన ట్రాక్టరులో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా ముందస్తు సమాచారంతో తన సిబ్బందితో వెళ్లి ఇసుక ట్రాక్టరును సీజ్ చేసినట్లు ఎస్సై కొండాంరెడ్డి తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టరును పోలీసు స్టేషన్ ఆవరణలో ఉంచుకొని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మిల్లులలో ముగ్గురాయి నిల్



**ఓబులవారిపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** ఏపీఎండీసీ సంస్థను నమ్ముకొని దాదాపు 200 మందికి పైగా పల్వరైజింగ్ మిల్లుల యజమానులు నిర్మించుకున్నారు. అయితే ఈ మిల్లులు కొన్ని రోజులుగా కొంత వ్యాపారం సాగించినా అవి కొందరికి అందని ద్రాక్షలా మారి కలగానే మిగిలాయి. ఈ నేపథ్యంలో తెదేపా ప్రభుత్వంలో మూతపడ్డ మిల్లులను పున: ప్రారంభించిన వైసీపీ ప్రభుత్వం రాగానే చిరు వ్యాపారులకు చిరు పల్వరైజ్ మల్లుల యజమానులకు ముగ్గురాయిని సరఫరా చేయాలని జగన్ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆదుకునే ఉద్దేశంతో డీవోల ద్వారా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు అందరికీ తెలిసిందే. అయితే కొంత మంది ధ్యేయంగా మూతపడ్డ పని చేయని మిల్లులకు బినామీ ద్వారా లీజుకు తీసుకొని వాటి ద్వారా రాయని కొనుగోలు చేస్తూ ఒక కేజీ ముగ్గు పిండి కూడా కస్టర్డ్ చేయకుండా ముగ్గురాయిని నిల్వ చేసి అందులో నాసిరకం ముగ్గురాయి కూడా పిచికారి చేసి ఎక్స్‌పోర్ట్ కంపెనీలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని పలువురు యజమానులు కూడా విమర్శిస్తున్నారు. అంతేకాకుండా లీజుకు తీసుకున్న మిల్లులలో ఒక్క ముగ్గురాయి కూడా నిల్వ ఉండడం లేదని లీజుదారుల డంప్ చేసిన గుత్తేదారుల ప్లాట్లలో ముగ్గురాయి ఫుల్‌గా ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని విమర్శలు లేకపోలేదు. ఏది ఏమైనా కొంత మంది సిండికేట్ అయ్యి బినామీ పేర్లతో మిల్లులు లీజుకు తీసుకొని వ్యాపార లావాదేవీలు సాగిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు అర్హులైన పల్వరైజ్ యజమానులకు ముగ్గురాయి సరఫరా చేసి చిరు వ్యాపారులను చిరు మిల్లుల యజమానులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పుస్తక పఠనం ప్రతి విద్యార్థికి ఓ వ్యవసనంలా మారాలి : ఎంఈవో త్యాగరాజు

**తంబళ్లపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థికి పుస్తక పఠనం ఓ వ్యసనంలా మారాలని ఎంఈవో త్యాగరాజు సూచించారు. బుధవారం శాఖా గ్రంథాలయంలో జిల్లా శాఖా గ్రంథాలయ ఛైర్మన్ మధుబాల, కార్యదర్శి శ్రీశర్మ ఆదేశాల మేరకు పుస్తక పఠనం కార్యక్రమాన్ని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ఎంపీడీవో సురేంద్రనాథ్‌లు సరస్వతి పూజతో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయంలోని పలు రకాల పుస్తకాలను పఠనం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం, చారిత్రాత్మక పరజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం, సంస్కృతి సంప్రదాయాలు, చట్టాలు, న్యాయ వ్యవస్థ తదితర వాటిపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జిలానీబాషా, హెచ్‌ఎం పురుషోత్తమాచారి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకే ప్రాధాన్యత : ఎంపీడీవో సురేంద్రనాథ్

**తంబళ్లపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** తంబళ్లపల్లె మండలంలో ప్రజలకు సంక్షేమ పథకాల అమలుకు సచివాలయ సబ్బందితో పాటు వాలంటీర్లు కృషి చేయాల్సి ఉందని ఎంపీడీవో సురేంద్రనాథ్ సూచించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో తంబళ్లపల్లె, పరసతోపు పంచాయతీల కార్యదర్శులు, వాలంటీర్లతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా అధికార యంత్రాంగంతో పాటు వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందంచే ప్రక్రియలో భాగంగా 25 రకాలు ప్రత్యక్ష నగదు, 4 రకాలు పరోక్ష నగదు బదిలీ పద్ధతిపై ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత సచివాలయ పరిధిలో అనంతరం సచివాలయ సబ్బంది గ్రామ స్థాయిలో నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నరసింహులు, సోమశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల బాబుకు ఆత్మీయ అభినందన సత్కారం



**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 15, ప్రభాతవార్త:** చదువుల బాబు చిన్నప్పటి నుంచి నిరంతరం సాగించిన కృషి ఫలితంగానే ఈనాడు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించిందని ప్రతి ఒక్కరూ చిన్నప్పటి నుంచి ప్రముఖులను ఆదర్శంగా తీసుకొని లక్ష్యాన్ని నిర్దేశించుకొని సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని వైఎస్ఆర్ కడప జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉషారాణి పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో 15న కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డీకే చదువుల బాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉషారాణి విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఉషారాణి, ఏపీ రాష్ట్ర గ్రంథాలయాల డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, కడప గ్రంథాలయ అధికారి అమీరుద్దీన్, ప్రొద్దుటూరు శాఖాగ్రంథాలయాధికారిణి తిరుపతమ్మ, చంద్రశేఖర్, కొండయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించేందుకే టీడీపీ, జనసేన పొత్తు



**రాయచోటి, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతిని నిర్మూలించేందుకే టీడీపీ, జనసేన కలిశాయని మాజీ శాసనసభ్యులు రాయచోటి తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం రాయచోటి పట్టణంలోని స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీడీపీ, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రాయచోటి తెదేపా ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి నిర్మూలించేందుకే టీడీపీ జనసేన కలిశాయని రాబోయే 2024 ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీల జెండా ఎగురడం ఖాయమన్నారు. అంతేకాక జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కార్యక్రమాల కోసం ప్రజలను కలవడం కోసం వైజాగ్ వెళ్తుంటే ప్రభుత్వం అడుగడుగునా అడ్డంకులు కల్పించడమే కాకుండా ఆయన ఆయనపై, చంద్రబాబుపై అక్రమ కేసులు పెడుతూ వేధించడం దారుణమన్నారు. ఆత్మీయ అవగాహనతో ముందుకు సాగుతూ అధినాయకుల లక్ష్యసాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జనసేన ముఖ్య నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖాదర్‌బాషా, జనసేన రాష్ట్ర కార్యదర్శి రాజంపేట పార్లమెంటరీ ఇన్‌ఛార్జి చాన్, జనసేన పార్టీ రాయచోటి ఇన్‌ఛార్జి షేక్ హాసన్ బాషా, రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం నాయకుడు రామా శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మల్లు నర్సారెడ్డి, రాయచోటి రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకట సుబ్బారెడ్డి, సాయి, చిన్న రెడ్డయ్య, పార్థసారధిరెడ్డి, రాయచోటి జనసేన, టీడీపీ సమన్వయకర్త మహ్మద్ అలీ, జనసేన పార్టీ మహిళా నాయకురాలు పల్లవి, జనసన నాయకులు చెన్నూరు జయరాం, బాబ్జీ, అజయ్‌వర్మ, ప్రదీప్, నబీర్ రియాజ్, మల్లికార్జున, ఇమాం హుసేన్, పరమేష్, బుడ్డా శివాజీ, నరసింహ, బాలాజీ, భరత్, దినేష్, ఇమాం హుసేన్, తెదేపా రాయచోటి నియోజకవర్గం నాయకులు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రాయచోటి మున్సిపాలిటీన అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుదాం



**రాయచోటి, నవంబరు 15, ప్రభాతవార్త:** రాయచోటి మున్సపాలిటీ సమిష్టి కృషితో అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలుపుదామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్య చర్యల మెరుగుదలకు కృషి చేయాలన్నారు. అజెండా, అదనపు అజెండాలపై చర్చించారు. కౌన్సిలర్లు చెప్పిన సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశాలకు అన్ని శాఖల అధికారులు హాజరు కావాల్సిందేనన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘాల కంద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ అధికారులకు, ఇటు కౌన్సిలర్లకు సూచించారు. సమిష్టి కృషితో మున్సిపాలిటీని తదుపరి స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ఎమ్మెల్యే కృషి ఎనలేనిది : పాలకవర్గంమున్సిపాలి అభివృద్ధిలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కృషి ఎనలేనిదని మున్సిపల్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. గ్రేడ్-3 నుంచి గ్రేడ్-1 మున్సిపాలిటీని అప్‌గ్రేడ్ చేయడం పట్టణం అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేయించడం జిల్లా కేంద్రం చేయడం అసెంబ్లీ తరహాలో మున్సిపల్ సభాభవనం తదితర అభివృద్ధి పనులతో శ్రీకాంత్‌రెడ్డి కృషి ఎనలేనిదని సమావేశంలో కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణం అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## బీటెక్ రవికి అండగా ఉంటాం



**ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 15, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవిని అర్ధరాత్రి ఒక దొంగ లాగా, పోలీసులు అరెస్టు చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రవి మన ప్రజా క్షేత్రంలో అందరికీ అందుబాటులో ఉంటాడని పోలీసులు ఎప్పుడు పిలిచినా ఆయన హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని పది నెలల క్రితం లోకేష్‌ను ఎయిర్‌పోర్టులో కలిసేందుకు వెళ్తుండగా జరిగిన చిన్న తోపులాటలో 324 సెక్షన్ కింద కేసు నమోదు చేశారని ప్రస్తుతం పోలీసులు గాయపడడంతో అరెస్టుచేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రజల ఆస్తులు దోచుకోవడం జరుగుతుందని అప్పటికే లిక్కర్, ఇసుక, ల్యాండ్ మాఫియాతో కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. 10 నెలల నుంచి ఆయన్ను ఎప్పుడైనా హాజరు పరుచుకోవచ్చని కేవలం ఆయన నియోజకవర్గంలో ఇబ్బంది జరగకూడదనే ఉద్దేశంతో అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎస్సీ, ఎస్టీ ఆస్తులు కూడా దోచుకోవడం సర్వసాధారనంగా మారిందని తెలిపారు. నాసిరకం మద్యం తయారు చేస్తూ మద్యం ప్రియుల ఆరోగ్యం హరిస్తున్నారన్నారు. పాత తరం లిక్కర్ కొద్ది మేరకు ప్రాణాంతకం కాకుండా ఉండేదని ప్రస్తుత మద్యం ప్రాణాంతకమన్నారు. వీటి వల్ల సంపాదించిన డబ్బును వేల కోట్లు ఖర్చు చేసి మళ్లీ జగన్ గెలిచేందుకు కుట్ర పన్నుతున్నారన్నారు. ప్రజాస్వామ్య మనుగడ ప్రమాదంలో పడిందని ప్రజలు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని తెదేపాను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాసం రఘురామిరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, కొండారెడ్డి, కొండయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాధవరం-11లో వైసీపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



**రాయచోటి రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త:** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని మండల బీసీ నాయకుడు పల్లపు రమేష్ ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు మరియు గృహ సారథులు తదితరులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని రాయచోటి రూరల్ మండలం మాధవరం-11లో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభంచారు. ఈ సందర్భంగా గ్రామంలో 2019 జూన్ నుంచి 2023 జూన్ వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు జగనన్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించి మరింత లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు పల్లపు రమేష్, ఈఓఆర్డీ సురేష్, సర్పంచ్ దివాన్, సచివాలయ కన్వీనర్లు రాజగోపాల్‌రెడ్డి, గంగిరెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పోస్టర్ల ఆవిష్కరణ



**పెండ్లిమర్రి, నవంబరు 15, ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ క్షేత్రమైన పొలతల మల్లేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాస ఉత్సవాలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ నాగ మల్లారెడ్డి, చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్‌రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, కమలాపురం మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండెన్న స్వామి గుడిలో స్పటిక లింగం ప్రతిష్టాపన రాష్ట్రానికే తలమానికం..



**బి.కొత్తకోట, నవంబరు 15, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండలం బీరంగి గ్రామం కూగుట్ల కోనలో వెలసిన బండెన్న స్వామి ఆలయంలో ప్రతిష్టాపన స్పటిక లింగం ఆంధ్ర రాష్ట్రానికే తలమానికంగా నిలిచింది. ఈ స్పటిక శివలింగం 24.50 కిలోల బరువుతో రాష్ట్రంలోనే తొలి అతిపెద్ద స్పటిక శివలింగంగా పేరు గడించినట్లు బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి మరియు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 19న ఆదివారం బీరంగి గ్రామం గూగుట్లకోన ఆలయంలో 221 దేవుళ్ల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరుగుతుందన్నారు. అదే విధంగా స్పటిక శివలింగ ప్రతిష్ట మహోత్సవం మరియు పీఠం అనంతరం ధ్యాన మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమాలు సంస్కృతీ సంప్రదాయాలతో పాటు శాస్త్రోక్తంగా అట్టహాసంగా జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమాలకు కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రంలోని వేలాది మంది భక్తులు, ప్రజలు ఈ మహత్తర కార్యక్రమానికి హాజరై ఆ మహాశివుని కృపాకటాక్షాలు పొంది ధన్యవంతులు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం కోసం వచ్చే వేలాది మంది భక్తులకు భోజన వసతితో పాటు సకల సౌకర్యాలు చేయడానికి కృషి చేస్తున్నామని ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు, ప్రజల సహకారం అందించాలని కోరారు.

## విద్యార్థులకు గ్రంథాలయాలే నేటి విజ్ఞాన కేంద్రాలు : హెచ్ఎం భాస్కర్



**బి.కొత్తకోట, నవంబరు 15, ప్రభాతవార్త:** నేటి విద్యార్థులకు గ్రంథాలయాలు విజ్ఞాన కేంనరదాలుగా ఉపయోగించుకోవాలని బాలికోన్నత పాఠశాల హెచ్ఎం భాస్కర్ సూచించారు. బుధవారం మండల శాఖ గ్రంథాలయంలో ఆయన పుస్తక పఠన కార్యక్రమాన్ని సరస్వతీ పూజతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రంథాలయాల పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో పాటు మానసిక ఉల్లాసం, ప్రపంచ చరిత్ర, దేశ నాయకుల చరిత్ర, చట్టాలు, న్యాయవిజ్ఞానం పెంపొందుతుందన్నారు. గ్రంథాలయ అధికారి తులసీ నాయక్ మాట్లాడుతూ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ప్రత్యేకంగా రూ.50కి సభ్యత్వం ఇవ్వడం జరుగుతఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీటెక్‌రవిపై బెట్టింగ్ కేసు పెట్టడం పోలీసుల వింత ధోరణికి పరాకాష్ట



**పులివెందుల, నవంబర్ 15, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి)పై బెట్టింగ్ కేసు పెట్టడం పోలీసుల వింత వైఖరికి పరాకాష్ట అని తెదేపా రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ జోనల్ మాజీ ఛైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. సింహాద్రిపురంలో బీటెక్ రవి స్వగృహంలో రవి సతీమణి లతారెడ్డిని ఆయన పరామర్శించారు. జరిగిన విషయాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. బీటెక్‌రవి సీప బంధువు, తెదేపా సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, తెదేపా రాష్ట్ర లీగల్ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ప్రభుత్వ న్యాయవాది గురప్ప, తెదేపా లింగాల మండల అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథరెడ్డి, తెదేపా పులివెందుల ఆర్టీఎస్ కోఆర్డినేటరు కుప్పాల విజయవర్ధన్‌రెడ్డిలతో కలిసి రెడ్యం విలేకర్లతో మాట్లాడారు. బీటెక్ రవికి బెయిల్ రాకుండా ఉండేందుకు సెక్షన్ 333ను అదనంగా చేర్చారని, ఒకవేళ ఈ కేసులో బెయిలు వస్తే బయటకు రాకుండా ఉండేందుకు క్రికెట్ బెట్టింగ్ కేసు పెట్టారని, ఇది పోలీసుల వింత ధోరణికి, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ పక్షపాత ధోరణికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. ఏఎస్సైకి తీవ్ర గాయాలైనప్పుడు ఏనాడూ ఆ విషయం పోలీసులు ప్రస్తావించలేదన్నారు. ఒక పోలీసు అధికారికి తీవ్ర గాయాలైనప్పుడు బీటెక్ రవి అందుబాటులో ఉన్నా ఎందుకు అరెస్టు చేయాలని రెడ్యం సూటిగా ప్రశ్నించారు.

## జగన్ ఓటమి భయంతోనే దేశం నాయకుల అక్రమ అరెస్టు



**కడప వైద్యవిభాగం, నవంబరు 15, ప్రభాతవార్త:** వైఎస్.జగన్ రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో టీడీపీ నేతలను, నాయకులను అక్రమ అరెస్టు చేయిస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, ప్రొద్దుటూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డిల అక్రమ అరెస్టులను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివవాసరెడ్డి, జనసేన జిల్లా ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్‌లు తీవ్ర స్థాయిలో ఖండించారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 26న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి అధికారులపై దురుసుగా ప్రవర్తించారని బెయిలబుల్ కేసు పోలీసులు నమోదు చేశారన్నారు. పది నెలల నుంచి ఆయన కనబడలేదా అని వారు పోలీసులను నిలదీశారు. కొప్పర్తి వద్ద కారులో వెళ్తున్న బీటెక్ రవిని అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలించకుండా గంట పాటు ఎక్కడికి తీసుకెళ్లారని ప్రశ్నించారు. సీఎం జగన్ ఓటమి భయంతో అక్రమ కేసులు బనాయించి తెదేపా నేతలను ఇబ్బందులకు గురిచేయడం తగదని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో వైసీపీ భూస్థాపితం కాకతప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరిప్రసాద్, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, జిలానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జావారిపల్లెలో ధ్వజారెడ్డికి బ్రహ్మరథం

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త :** కులమతాలు వద్దు... పథకాలే ముద్దు... అన్నచందంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బొజ్జావారిపల్లెలో 'ఏపి నీడ్ జగన్' కార్యక్రమానికి రామిరెడ్డి ధ్వజారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేవారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో కులాలు, మతాలు లేకుండా గాంధీజి మార్గంలో నడుస్తూ అందరి మన్ననలను పొందుతున్నారని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన కుటుంబానికి మంచి చేసి ఉంటేనే ఓట్లు వేయాలని కోరారు. ముఖ్యంగా బొజ్జావారిపల్లె గ్రామస్థులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు అందుతున్నాయని ముఖ్యంగా ప్రతి ఇంటికి జగనన్న సురక్ష, రెండు పెన్షన్‌లు ఇవ్వడం పట్ల గ్రామస్థులు సంతోషంగా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులవుతున్నారని అన్నారు. గ్రామ సర్పంచ్ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ మావిళ్ల సుబ్రమణ్యంలు గ్రామాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని భవిష్యత్తులో వారు కోరిన ప్రతి అవసరాన్ని తీర్చేవిధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ఇటీవల కాలంలో 10 కోట్ల 70 లక్షల పైబడి డిబిటి ద్వారా, నాన్ డిబిటి ద్వారా కోట్లాది రూపాయల పథకాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని వైభవంగా రామిరెడ్డి ధ్వజారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు నాయిని హరిక్రిష్ణారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, పురుషోత్తం, మల్లు క్రిష్ణారెడ్డి, ప్రముఖులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మసీదు ప్రాంగణం పరిశీలన...



**కడప వైద్యవిభాగం, నవంబరు 15, ప్రభాతవార్త:** నగరంలోని ప్రముఖ ప్రసిద్ధి చెందిన యాకూబ్ సాబ్ మసీదుకు సంబంధించిన గోడను కూల్చివేత కార్యక్రమంలో భాగంగా బుధవారం కడప నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు అఖిలపక్ష నేతలు మరియు నగర కమిషనర్ సాయిప్రవీణ్‌చంద్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బతినకుండా గౌరవిస్తూ సరైన న్యాయం చేస్తానని కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఎస్ నిసార్, సలావుద్దీన్, సత్తార్, నజీర్ అహ్మద్, నాజర్ అలలీ, ఫరూక్, సయ్యద్ రెహమాన్, ఇమ్రాన్, ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నేతలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలతో వాహనాలు నడపాలి



**కడప వైద్యవిభాగం, నవంబరు 15, ప్రభాతవార్త:** ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలతో వాహనాలు నడపాలని ట్రాఫిక్ ఎస్సై ఏఎస్ఎన్ కుమార్ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి అనే ప్రచార పోస్టర్లను వారు విడుదల చేశారు. రాయల్ రషీద్ అసోసియేషన్ ట్రాఫిక్ నిబంధనలపై ప్రచార పోస్టర్లను తయారు చేసి వాటిని ప్రజలకు అందిస్తూ సేవలు చేయడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ రషీద్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, ట్రాఫిక్ పోలీసు అధికారులు కొండయ్య, గంగులయ్య, శ్రీనివాసులు, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమాజ్‌వాదీ పార్టీ ఉమ్మడి జిల్లా నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల సమావేశం



**కడప వైద్యవిభాగం, నవంబరు 15, ప్రభాతవార్త:** సమాజ్‌వాదీ పార్టీ ఉమ్మడి కడప జిల్లా నియోజకవర్గాల ఇన్‌ఛార్జిల సమావేశం బుధవారం కడప పట్టణంలో జరిగింది. 10 నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలకు సమాజ్‌వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు టీవీ సుబ్బరాయుడు చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. సమాజ్‌వాదీ జిల్లా అధ్యక్షులు బీవీ సుబ్బరాయుడు మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి ఎలా ముందుకు తీసుకెళ్లాలో తెలిపారు. 2024 ఎన్నికల్లో కడప జిల్లా 10 నియోజకవర్గాల్లో పోటీ చేస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా 10 నియోజకవర్గాల అభ్యర్థులు మాట్లాడుతూ నియోజకవర్గం ఇన్‌ఛార్జిలుగా నియమించినందుకు సమాజ్‌వాదీ పార్టీ జాతీయ అధ్యక్షులు అఖిలేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, సోషలిస్టు థింకర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్టా మధు యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీ విజయం కోసం శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

## పాలకుల వైఖరి మారకుంటే పోరాటాలు

**బద్వేలుఅర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త :** విద్యారంగ సమస్య పట్ల పాలకుల వైఖరి మారకపోతే పోరాటాలు తప్పవని యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధన విజయ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం బుధవారం సాయంత్రం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన బద్వేలు , గోపవరం యూటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుంచి తప్పుకుంటూ ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలు చేసే సాకుతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ చరి త్రను వక్రీకరిసూ శాస్త్రియ విద్యావిదానంతో కూడిన పాఠ్యాంశాలను తొలగిస్తూ విద్యను కాషాయీకరించేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యావిధానం ఇతర రాష్ట్రాలకన్నా ఏపీ అమలు చేస్తోందని, విమర్శించారు. పేదలకు విద్యను అందని ద్రాక్షలా మార్చివేసిందన్నారు. జగన్ సర్కార్ చర్యలతో రాష్ట్రంలో వేలాది పాఠశాలలు మూసివేయపడ్డాయని విమిర్శంచారు. అలాగే ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన పాత పెన్షన్ విధానం హామిని నిలబెట్టుకోలేకపోయారన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును పీఆర్‌సీ ఏర్పాటు చేసి అమలు చేయాల్సి ఉండగా కమిషన్‌ను ఏర్పాటు చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి గురు ప్రసాద్, జిల్లా ఆడిట్ కమిటి సభ్యులు శశిధర్ కుమార్, బద్వేలు మండల అధ్యక్షులు శివ ప్రసాద్, ట్రెజరర్ గుర్రయ్య, , గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్రిష్టఫర్, కంచిరెడ్డి, ట్రెజరర్ రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెన్నయ్య, దేవానందం , శ్రీధర్‌రెడ్డి, పాలా శ్రీనివాసరెడ్డి, సుబ్బరాజా తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే జగన్‌సర్కార్ ఫస్ట్

**రాజంపేట అర్బన్, నవంబరు 15 ప్రభాతవార్త** సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకే అందించడంలో దేశంలోనే జగన్‌సర్కార్ ప్రథమమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కూచివారిపల్లె, సరస్వతిపురం సచివాలయాల పరిధిలో జగనన్నే ఎందుకు కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానం సర్కిల్‌లో వైకాపా జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఫలాలను నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకే జమ చేస్తూ నేరుగా లబ్ది చేకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం తిరుగులేని రికార్డులను సాధించిందన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకే జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కూడా వైకాపా ప్రభుత్వం ముందుందన్నారు. అందుకే ప్రజలు వచ్చే ఎన్నికల్లో జగన్‌ను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు రెడ్డిమాసి రమేష్‌నాయుడు, వెలగచర్ల గంగిరెడ్డి, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, వడ్డే రమణ తదితరులు పాల్గొన్నారు.